ప్రజాజ్యోతి
నిజామాబాద్
కామారెడ్డి
శనివారం | 17 | మే | 2025 | పేజీలు: 4




## గత ఏడాదితో పోలిస్తే జిల్లాలో జోరుగా

# వరి ధాన్యం కొనుగోళ్లు

### రాష్ట్రంలో తృతీయ స్థానం.. జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మే 16.** జిల్లాలో 2024 - 25 రబీ సీజన్ కు సంబంధించి ధాన్యం కొనుగోలు జోరుగా కొనసాగుతున్నదని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేసిన 446 ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వార ఇప్పటి వరకు 62,830 మంది రైతుల నుండి 776 కోట్ల విలువైన 3.35 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ తో రాష్ట్రం లో కామారెడ్డి జిల్లా తృతీయ స్థానం లో నిలిచిందనీ తెలిపారు. దీంట్లో 1.62 మెట్రిక్ టన్నుల దొడ్డు రకం, 1.73 లక్షల మెట్రిక్ టన్నుల సన్న రకం ధాన్యం కొనుగోలు చేశామని. ఇప్పటి వరకు 44,495 మంది రైతులకు గాను 660 కోట్ల వరకు డబ్బులు చెల్లింపులు కూడా పూర్తయ్యాయనీ తెలిపారు. గతేడాది పోలిస్తే అనగా రబీ 2023 - 24 ఇదే సమయానికి 50,040 రైతుల నుండి 2.45 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని మాత్రమే కొనుగోలు చేయగా, అదేవిధంగా ఆ క్రిందటి ఏడాది అనగా రబీ 2022 - 23 సీజన్ లో 30264 రైతుల వద్ద నుంచి 1.79 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ను కొనుగోలు చేశామన్నారు. గత రెండు సీజన్ లతో పోలిస్తే ఈ రబీ సీజన్ లో ధాన్యం కొనుగోళ్ళు, రైతులకు చెల్లింపులు 40 శాతం అధికంగా చేయడం జరిగిందని తెలిపారు. ఇప్పటి వరకు సన్న రకం ధాన్యం అమ్మిన 18,570 మంది రైతులకు బోనస్ చెల్లింపులకు రూ.73.96 కోట్లు ప్రభుత్వానికి సిఫార్సు చేశామన్నారు. అలాగే జిల్లా వ్యాప్తంగా ఉన్న కొనుగోలు కేంద్రాలలో అకాల వర్షాలను దృష్టి లో ఉంచుకొని కేంద్రాలలో తగినన్ని టార్పాలిన్ లను ఏర్పాటు చేయాలనీ మార్కెటింగ్ శాఖ వారికి సూచించారు. అలాగే రైతులు తమ వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలలో అమ్ముకునే క్రమములో ఎటువంటి ఇబ్బందులు కలగకుండా సంబంధిత అధికారులు తగు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

## పోలీస్ స్టేషన్లో సివిల్ పంచాయతీలు వద్దు..?

### రౌడీ షీటర్ల పై నిఘా పెంచండి..!

### విధి నిర్వహణలోనిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు..!

### ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదు..?

### జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర

**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మే 16.** జిల్లాలో రౌడీ షీటర్ల పై గట్టి నిఘా పెట్టాలని జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర అన్నారు. మేరకు గురువారం జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీస్ అధికారులతో నెలవారి సమీక్ష సమావేశం నిర్వహించారు. గంజాయి, మట్కా, జూదం.. వంటి అసాంఘిక కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన పోలీసు అధికారులను ఆదేశించారు. పెండింగ్ కేసులపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రతి కేసులో వేగవంతమైన దర్యాప్తు జరగాలని, బాధితులకు సత్వర న్యాయం అందాలన్నారు. పోలీస్ స్టేషన్ ఆవరణలో సివిల్ పంచాయతీలు పెట్టవద్దన్నారు.సైబర్ మోసాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ప్రతి స్టేషన్ పరిధిలో సీసీ కెమెరాలు పెంచాలని, రోడ్డు ప్రమాదాలు జరిగే బ్లాక్ స్పాట్స్ గుర్తించి నివారణ చర్యలు చేపట్టాలన్నారు. సమావేశంలో అడిషనల్ ఎస్పీ నరసింహారెడ్డి, ఏఎస్పీ చైతన్య రెడ్డి, డీఎస్పీలు, సీఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.



## డెంగ్యూ నివారణకు

# ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

### ప్రభుత్వ వైద్యాధికారి సృజన్




నాగిరెడ్డిపేట్,మే16(ప్రజాజ్యోతి): డెంగ్యూ వ్యాధి నివారణకు ప్రతి ఒక్కరూ కృషిచేయాలని ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ సృజన్ తెలిపారు.శుక్రవారం జాతీయ డెంగ్యూ నివారణ దినోత్సవం సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా వైద్యాధికారి సృజన్ మాట్లాడుతూ డెంగ్యూ వ్యాధి రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని,దోమ.. పుట్టకుండా.. కుట్టకుండా చర్యలు తీసుకుని, డెంగ్యూ వ్యాధి రాకుండా నివారణకు తీసుకోవలసిన చర్యలపై ప్రజలకు వివరించారు.అలాగే వ్యాధి నిర్మూలనకు తీసుకోవలసిన జాగ్రత్తలప్తె ఆరోగ్య అవగాహన కల్పించారు. దోమల నివారణకు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత పాటించాలన్నారు. లార్వా వ్యాప్తి చెందకుండా ఉండేందుకు పరిసరాల్లో నీటి నిల్వ లేకుండా,మురికి గుంటలు ఏర్పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. దోమతెరలు కూడా వాడాలని సూచించారు. ప్రతీ శుక్రవారం " డ్రైడే-ఫ్రైడే" గా పాటించాలని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పీహెచ్‌సీ సూపర్‌వైజర్‌లు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కొత్త బీసీ కాలనీలో సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

**రాజంపేట మే 16 (ప్రజా జ్యోతి)** రాజంపేట మండల కేంద్రంలోని కొత్త బీసీ కాలనీలో శుక్రవారం భారతీయ జనతా పార్టీ (బీజేపీ) నాయకులు, కామారెడ్డి శాసనసభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి నియోజకవర్గ అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ పనులకు ఐదు లక్షల రూపాయల అంచనా వ్యయంతో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎన్ఆర్ఇజిఎస్) నిధులు వినియోగించబడుతున్నాయి. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, అధికారులు మరియు కాలనీ వాసులు పాల్గొన్నారు.





## మే 20న జరగాల్సిన

# సార్వత్రిక సమ్మె జూలై 9కి వాయిదా

### సిఐటియు జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్

**కామారెడ్డి టౌన్ ప్రజా జ్యోతి న్యూస్ మే 16:** దేశంలో నెలకొన్న ప్రత్యేక పరిస్థితులరిత్యా మే 20న జరగాల్సిన సార్వత్రిక సమ్మె జూలై 9 కి వాయిదా వేయడం జరిగిందని సిఐటియు జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ అన్నారు. శుక్రవారం కామారెడ్డి జిల్లా కేంద్రంలోని సిఐటియు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ భారతదేశంలో ఈ దేశ కార్మికులకు, కర్షకులకు, రైతులకు వ్యవసాయ కూలీలకుప్రమాదకరమైనటువంటి నాలుగు లేబర్ కోర్టులను వ్యతిరేకిస్తూ జాతీయస్థాయి ట్రేడ్ యూనియన్ సంఘాలు వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘం ఈనెల 20న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు పిలుపునిచ్చి వేల సంఖ్యలో దేశ ప్రజలు ఎక్కడికక్కడ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపు నివ్వడం జరిగింది, కానీ భారతదేశంలో నెలకొన్నటువంటి కొన్ని ప్రత్యేక పరిస్థితుల వల్ల ఈనెల అంటే మే 20 న జరగాల్సిన సార్వత్రిక సమ్మెను తాత్కాలికంగా వాయిదా వేస్తూ జులై 9 నా ఈ సమ్మెను జరపాలని నిర్ణయించడం జరిగిందన్నారు. ఈ జిల్లాలో కార్మికులు, రైతులు, కర్షకులు ఈ విషయాన్ని గమనించి జూలై 9న జరిగే ఈ సార్వత్రిక సమ్మెలో తమరు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేయడం జరిగిందన్నారు. మోడీ కార్మిక, కర్షక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా నిరంతరం పోరాటాలు చేయాలని పిలుపునిస్తున్నాం అన్నారు. ఈ సమావేశంలో సిఐటియు జిల్లా నాయకులు ఎస్ వెంకట్ గౌడ్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కొత్త నరసింహులు పాల్గొన్నారు



# రాజీవ్ యువ వికాసం అర్హుల జాబితాను రూపొందించాలి

### బ్యాంకులకు డీపీఎం సూచన

**నాగిరెడ్డిపేట్,మే16 (ప్రజాజ్యోతి):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకం కింద దరఖాస్తులు చేసుకున్న వారిలో అర్హులైన లబ్ధిదారులను గుర్తించాలని జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ డీపీఎం సుధాకర్ బ్యాంకర్లను కోరారు. శుక్రవారం నాగిరెడ్డిపేట్ మండలంలో గల యూనియన్ బ్యాంకు,ఎస్బీఐ,తెలంగాణ గ్రామీణ బ్యాంకు మేనేజర్లతో సమీక్షించారు ఆయన మాట్లాడుతూ నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కల్పించే దిశగా ప్రభుత్వం చేపట్టిన రాజీవ్ యువ వికాసం పథకంలో వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి,దరఖాస్తుల పరిశీలన పార్దర్శకంగా నిర్వహించి అర్హులైన వారి జాబితా రూపొందించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఆయన వెంట ఏపీఎం జగదీష్ కుమార్,సీసీ రషీద్ ఉన్నారు.

## మున్సిపల్ కార్మికులకు ప్రతినెల

# 5వ తేదీ లోపు జీతాలు చెల్లించాలి

### మున్సిపల్ కార్మికులను ఇబ్బంది పెడుతున్న ఎస్సై నాగేష్

### జిల్లా కలెక్టర్ ఎస్సై నాగేష్ పై చర్యలు తీసుకోవాలి

### తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు రాజనర్సు ( సిఐటియు )





**కామారెడ్డి టౌన్ ప్రజా జ్యోతి న్యూస్ మే 16:** మున్సిపల్ కార్మికులకు వేతనాలు చెల్లించాలని గత ఐదు ఆరు రోజులుగా అధికారులను అడుగుతున్న ఎవరు స్పందించడం లేదని, మున్సిపల్ కార్మికులను వివిధ రకాలుగా ఎస్సై నాగేష్ ఇబ్బంది పెడుతున్నాడని మున్సిపల్ కార్మికుల సంఘం జిల్లా అధ్యక్షుడు సిఐటియు రాజనర్సు అన్నారు. శుక్రవారం మున్సిపల్ ఆర్ ఐ గోపాల్ రెడ్డికి సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రాజనర్సు మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులను ఇబ్బంది పెడుతున్న ఎస్సై నాగేష్ పై కలెక్టర్ చర్య తీసుకోవాలని కలెక్టర్ కోరుతున్నామన్నారు. తమకు మున్సిపల్ నుండి గత ఆరు నెలలుగా పి ఎఫ్, ఈఎస్ ఐ జమచేయకపోవడంతో శుక్రవారం మున్సిపల్ కార్మికులు విభాగంలో ఉదయం ఐదు గంటలకు పనులు బంద్ చేసి ఎస్సై నాగేష్ కి ఫోన్ చేసి తమ సమస్యలను పరిష్కారం కోసం అడగగా మీ సమస్యలతో నాకు సంబంధం లేదని, వేతనాలు వచ్చిన రాకున్నా విధులు మాత్రం చేయాలని ఫోన్లో సమాధానం ఇవ్వగా, మున్సిపల్ కమిషనర్ కి ఫోన్లో తమ వేతనాల విషయం అడగగా ఇంకా టైం పడతదని మీ ఇష్టం అనే విధంగా మాట్లాడడంతో మున్సిపల్ కార్మికులము మనోవేదనకు గురై ఉదయం 5 గంటల నుండి పనులు బంద్ పెట్టి మున్సిపల్ కార్యాలయం వద్దకు వచ్చి ధర్నా చేసిన ఏ ఒక్క అధికారి గాని, సెక్షన్ సంబంధించిన అధికారులు కానీ సమాధానం చెప్పకపోవడంతో మున్సిపల్ కార్మికులు ఆందోళన బాట పట్టారన్నారు. మున్సిపల్ కార్మికుల న్యాయమైన డిమాండ్స్ మున్సిపల్ కార్మికులకు ప్రతినెల ఐదు తారీకు జీతాలు రావాలని, 11 మందిని తీసివేసిన కార్మికులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని, ఆరు నెలల పెండింగ్ జీతాలు ఇవ్వాలని, 60 సంవత్సరాలు నిండిన కార్మికుల స్థానం లో వారి వారసులకు ఒక్కరికి ఉద్యోగము ఇచ్చి వారికి చదువు రిత్య ప్రమోషన్ కల్పించలన్నారు కార్మికుల స్థానం లో వారి కుటుంబంలో ఒక్కరిని పెట్టుకున్న పెట్టుకోవాలన్న జిఒ ఉన్నప్పటికీ 60 సంవత్సరాల నిండిన కార్మికులు స్థానంలో వారి కుటుంబ సభ్యులను పెట్టుకోవడం లేదన్నారు ఆరోగ్యం బాగాలేని పరిస్థితిలో మానవత దృక్థం తో వారి స్థానంలో బదిలీ పెట్టుకునే అవకాశాన్ని ఉందని అలా చేయాలని ఎస్సై నాగేష్ కు మున్సిపల్ కమిషనర్ చెప్పిన ఎస్సై నాగేష్ వినడం లేదన్నారు. మున్సిపల్ కార్మికులను అనేక ఇబ్బందులు గురి చేస్తు మున్సిపల్ కార్మికులు తమ సమస్యలను పరిష్కరించాలని వస్తే వారిని ఇష్టమొచ్చినట్టు మాట్లాడి బెదిరిస్తున్నాడు అన్నారు ఎస్సై నాగేష్ తన ఇష్టం వచ్చినట్టు ప్రవర్తిస్తూ కింది స్థాయి జవాన్లను, కార్మికులను రివ్యూ మీటింగ్ పేర్లతోటి అతని అనుకూల సమయంలో ఉదయం మధ్యాహ్నం పూట రివ్యూ మీటింగ్ పేర్లతోటి కార్మికులను జవాన్లను వేధిస్తున్నాడన్నారు దీనికి కారణం అతనికి మున్సిపల్ లో మరో అధికారి అండదండలు ఉన్నాయన్నారు. అతను రాజకీయ నాయకుల అండదండలతో కార్మికుల మధ్య చిచ్చు పెడుతూ గ్రూపులుగా ఏర్పాటు చేస్తున్నాడన్నారు. రాజకీయాలకు తొత్తుగా మారి ఇక్కడనే తిష్ట వేస్తూ ఎంతో మంది కడుపులు కొడుతున్నాడు ఇతనిపై జిల్లా కలెక్టర్ చర్య తీసుకోవాలని కోరుతున్నామన్నారు మున్సిపల్ లో కార్మికులుగా అత్యధికంగా దళితులు, మధ్యతరగతి కి చెందిన వారే ఉన్నారన్నారు. ఈ మున్సిపల్ పై మూడు పార్టీల నాయకులు పెత్తనం చలాయించడంతో వారి మధ్య కార్మికులను నలిగిపోతున్నామని కలెక్టర్ దృష్టి సారించి ఏ రాజకీయ నాయకునికి మున్సిపల్ కు సంబంధం లేకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్మిక సంఘం సిఐటియు జిల్లా కార్యదర్శి మహబూబ్ కామారెడ్డి శానిటేషన్ ఉపాధ్యక్షులు సంతోష్, దీవెన, శివరాజవ, జ్యోతి, మున్సిపల్ కార్మికులు గురియాల నర్సింలు, లక్ష్మీ రాజ్, బెల్లి కిషన్, యాదగిరి, అంజి, లడ్డు, కిషన్ రాజ్, ఇంద్ర సావిత్రి తదితరులు పాల్గొన్నారు

# పూజ చేసేది ఉందని భర్తను అటవీ ప్రాంతంలో తీసుకెళ్లి ప్రియుడితో కలిసి హత్య చేసిన భార్య

### వివహేతర సంబంధానికి అడ్డుకట్ట వేసేందుకే ప్లాన్

### వివరాలు వెల్లడించిన పోలీసులు



**ఎల్లారెడ్డి మే 16 (ప్రజా జ్యోతి)** అక్రమ సంబంధానికి అడ్డు వస్తున్నాడని భర్తను ప్రియుడితో కలిసి భార్య హత్య చేసింది. వివరాల్లోకి వెళితే శుక్రవారం ఎల్లారెడ్డి పోలీస్ స్టేషన్లో సీఐ రవీందర్ నాయక్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. ఎల్లారెడ్డి పోలీస్ స్టేషన్ పరిధిలోని లింగారెడ్డిపేట్ కు చెందిన షేక్ అహ్మద్ సాబ్ జనవరి 24న మిస్సింగ్ అయినా షేక్ అహ్మద్ సాబ్ ( 47) కనబడుట లేదని అతని భార్యని సాలవ్వ పోలీసులకు ఫిర్యాదు చేయగా ఫిర్యాదు చేసిందన్నారు. పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. నెలలు గడిస్తున్న సమాచారం లేకపోవడంతో భార్యను విచారించడం పోలీసులు మొదలుపెట్టారు. అయితే తన భర్త కనిపించడం లేదని పోలీసులను తప్పుదారి పట్టించేయత్నం చేసింది. పోలీసులు సాంకేతిక సెల్ ఫోన్ డాటా తో పాటు లోకేషన్ ఆధారంగా సాలవ్వ అదుపులోకి తీసుకొని విచ్చరించడంతో మహమ్మద్ సాబ్ ను తన ప్రియుడు అయిన కుర్మ కురుమ సాయిలుతో కలిసి ఎల్లారెడ్డి పరిసర అటవీ ప్రాంతంలో పూజ చేసేది ఉందని తీసుకెళ్లి మద్యం సేవించిన అనంతరం గొంతు నమిలి హత్య చేశారు. తర్వాత పెట్రోల్ పోసి కాల్చివేశారు. కొంతకాలం నుంచి సాలవ్వకు కుర్మాసాయిలుకు మధ్య ఉన్న వివాహేతర సంబంధానికే అహ్మద్ సాబ్ అడ్డుగా ఉన్నాడని అతని హత్య చేసినట్లు సిఐ రవీందర్ నాయక్ తెలిపారు. సాలవ్వకు కొంతకాలం నుంచి కురుమ సాయిలు పరిచయం ఏర్పడింది. ప్రియుడు కురుమ సాయిలుతో హతమార్చాలని ప్లాన్ వేసింది. పథకం ప్రకారం అహ్మద్ సాబ్ ను భార్యనే హత్య చేసినట్లు పోలీసులను నిర్ధారించారు. ఈ కేసును చేదించడంలో ఎల్లారెడ్డి ఎస్ఐ మహేష్%ఓ% సిబ్బంది అనిల్,సిద్ధు, ప్రసాద్, ఇద్రీస్ లను కామారెడ్డి ఎస్పీ రాజేష్ చంద్ర అభినందించారని సిఐ రవీందర్ తెలిపారు. వారి వద్ద నుంచి ద్విచక్ర వాహనంతో పాటు వెండి కడియం స్వాధీనం చేసుకొని ఇద్దరిని రిమాండ్ కు తరలించినట్టు సీఐ రవీందర్ నాయక్ తెలిపారు.

# జంగంపల్లిలో ఇందిరమ్మ ఇండ్ల పథకం భూమి పూజ

## పేదల సొంతింటి కల సాకారం



**రాజంపేట (బిక్కనూర్), మే 16 (ప్రజా జ్యోతి)** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద, పేదల సొంతింటి కలను సాకారం చేసే దిశగా మరో అడుగు ముందుకు వేసింది. ఈ క్రమంలో శుక్రవారం బిక్కనూర్ మండలం జంగంపల్లి గ్రామంలో లబ్ధిదారుని ఇంటి నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాల్గొని, లబ్ధిదారునకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాన్ని అందజేశారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్రకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీరామ్ వెంకటేష్ తదితర నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చంద్రకాంత్ రెడ్డి, మాట్లాడుతూ, పేదలకు సొంత గూడు కల్పించే ఈ పథకం వారి జీవన ప్రమాణాలను గణనీయంగా మెరుగుపరుస్తుందని అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న వివిధ సంక్షేమ పథకాల గురించి లబ్ధిదారులకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో పేదల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఈ పథకం ద్వారా నిరుపేదలకు రూ. 5 లక్షల ఆర్థిక సాయం అందించి, సొంత భూమి లేని వారికి ఉచితంగా స్థలం కేటాయిస్తున్నట్లు చంద్రకాంత్ రెడ్డి వివరించారు. ఈ కార్యక్రమం విజయవంతానికి మార్గదర్శనం అందించిన ప్రభుత్వ సలహాదారు మొహమ్మద్ షబ్బీర్ అలీ గారికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద లబ్ధిదారుల ఎంపికలో పారదర్శకతను పాటిస్తూ, అర్హులైన పేదలకు న్యాయం జరిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని నాయకులు పేర్కొన్నారు. ఈ పథకం ద్వారా 2028 నాటికి రాష్ట్రవ్యాప్తంగా 20 లక్షల ఇండ్ల నిర్మాణం పూర్తి చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, స్థానిక నాయకులు లబ్ధిదారుల కుటుంబ సభ్యులు పాల్గొని, పథకం పట్ల సంతృప్తిని వ్యక్తం చేశారు. జంగంపల్లి గ్రామంలో ఈ భూమి పూజ కార్యక్రమం పేదలకు నూతన ఆశలను రేకెత్తించింది.



## ఆరోగ్యశాఖ జాతీయ డెంగ్యూ దినోత్సవ ర్యాలీ

**ఆర్మూర్, మే 16 ఆర్ సి (ప్రజాజ్యోతి)** ఆర్మూర్ మండలంలోని గోవింద్ పెట్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో పెర్కిట్ వద్ద ఆరోగ్య శాఖ సిబ్బంది జాతీయ డెంగ్యూ దినోత్సవ ర్యాలీని పెర్కిట్ వీధులలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా గోవిందపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం హెల్త్ సూపర్వైజర్ అనసూయ కుమారి, మాట్లాడుతూ రాబోయేది వర్షాకాలం కావున ఇప్పటినుండే ప్రజలకు డెంగ్యూ వ్యాధి వ్యాప్తి చెందే విధానము మరియు దోమల వృద్ధి నివారణ గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని సిబ్బందికి సూచించారు. ఇంటి పరిసరాలలో కొబ్బరి చిప్పలు, పూల కుండీలు,టీ గ్లాసులు,పాత టైర్లు, పనికిరాని వస్తువులు, ఆట బొమ్మలు, లాంటివి ఉండకుండా ఎప్పటికప్పుడు తీసివేయించే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారుఇంటి పైన పనికిరాని వస్తువులు ఏమైనా ఉన్నట్లయితే తొలగించుకోవాలని అదేవిధంగా సెప్టిక్ట్ ట్యాంక్ కు ఉండే పైపు కు సన్నని జాలిని ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్తలు ఏస్తేరు రాణి, అరుణ, కవిత, జక్కుల మోహన్, గణేష్, ఆశ కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.



## రైతులకు జీలుగు విత్తనాల పంపిణీ

**ఆర్మూర్ మే 16 ఆర్ సి( ప్రజాజ్యోతి)** ఆర్మూర్ మండలం గోవింద్ పెట్ గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ బంటు మహిపాల్, ఆధ్వర్యంలో మామిడిపల్లి,గోవింద్ పెట్, గ్రామాల రైతులకు సబ్సిడీపై ప్రభుత్వం అందిస్తున్న జీలుగు విత్తనాలను రైతులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సీఈవో బొడ్డు రమేష్, గ్రామ వ్యవసాయ అధికారిని, గ్రామంలోని రైతులు తదితరులు పాల్గొన్నారు.



## ఇందిరమ్మ ఇండ్ల ప్రొసిడింగ్ కాపిలు అందజేత

**ఆర్మూర్ మే 16 ఆర్ సి (ప్రజాజ్యోతి)** జక్రాన్ పల్లి మండలంలోని లక్ష్మాపూర్ గ్రామంలో 7 ఇందిరమ్మ ఇండ్ల మంజూరు చేసిన పత్రాలను శుక్రవారం నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి, ఆదేశానుసారం మాజీ డిసిఎంఎస్ చైర్మన్ మునిపల్లి సాయరెడ్డి లబ్ధిదారులకు పంపిణీ చేశారు. లబ్ధిదారులు మాట్లాడుతూ ఎమ్మెల్యే భూపతి రెడ్డి,కి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సాయ రెడ్డి,కి ఎంతో రుణపడి ఉంటామని లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చిన్న సాయా రెడ్డి, పంచాయతీ సెక్రెటరీ, లబ్ధిదారులు, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రుద్రారం గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు నిర్మాణానికి భూమి పూజ



**ఎల్లారెడ్డి మే 16 (ప్రజా జ్యోతి)** ఎల్లారెడ్డి మండలంలోని రుద్రారం గ్రామంలో శనివారం కాంగ్రెస్ పార్టీ మండల యూత్ ఉపాధ్యక్షులు నవీన్, గ్రామం మాజీ సర్పంచ్ సత్యం గ్రామస్తులతో కలిసి ఇందిరమ్మ మోడల్ ఇళ్ల నిర్మాణా నికి భూమి పూజ చేశారు. అర్హులైన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు ఇచ్చే బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటుందని అన్నారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు కు ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యూత్ ఉపాధ్యక్షులు నవీన్, గ్రామస్తులు రామ్ భాగేష్, దుర్గరెడ్డి, సాయిలు' సాయిబాబు,నాగరాజు, రత్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాన్ని సందర్శించిన జిల్లా అధికారి



**రాజంపేట (భిక్కనూర్) మే 16 (ప్రజా జ్యోతి)** బిక్కనూర్ మండల పరిధిలోని పెద్దమల్లారెడ్డి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాన్ని శుక్రవారం జిల్లా సహకార అధికారి రామ్ మోహన్ సందర్శించారు. సంఘంలోని వసతులు, ట్యాబ్ ఎంట్రీలను పరిశీలించిన ఆయన, నిర్వహణపై సంతృప్తి వ్యక్తం చేశారు. బిక్కనూర్ మండలంలో మొదటగా పెద్దమల్లారెడ్డి సెంటర్ క్లోజ్ అయినందుకు రైతుల సహకారాన్ని ఆయన ప్రశంసించారు. ఈ సందర్భంగా సంఘ అధ్యక్షుడు బాలగౌని రాజాగౌడ్, మానిటరింగ్ అధికారి నగేష్, డీటీ శ్రీనివాస్, సంఘం సీఈఓ మోహన్ గౌడ్, డైరెక్టర్ సల్మెడ బాబు, రైతులు పాల్గొన్నారు. సంఘం యొక్క సమర్థ నిర్వహణకు అధికారులు, సిబ్బంది కృషిని రామ్ మోహన్ అభినందించారు.



## శ్రీ సిద్ధరామేశ్వర దేవాలయ ఈవోపై ఆరోపణలు తగవు

### ఎంఆర్పీఎస్ నేత శంకర్

**రాజంపేట (బిక్కనూర్) మే 16 (ప్రజా జ్యోతి)** శ్రీ సిద్ధరామేశ్వర దేవాలయంలో విధులు నిర్వహిస్తున్న ఈవో పి. శ్రీధర్‌పై కొంతమంది వ్యక్తులు అక్రమాల పేరుతో వ్యక్తిగత విమర్శలు చేయడం అనుచితమని ఎంఆర్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి పొట్టిగిని శంకర్ ఆవేదన వ్యక్తం చేశారు. అలాంటి వ్యాఖ్యలు గుడి పవిత్రతకు భంగం కలిగిస్తున్నాయని, దేవాలయ అభివృద్ధికి అడ్డుపడుతున్నాయని తెలిపారు. శ్రీధర్ ప్రస్తుతం 12 మండలాలకు ఇన్‌చార్జ్‌గా పనిచేస్తున్నారని, అదనంగా సలాబత్పూర్ శ్రీ ఆంజనేయస్వామి దేవాలయ బాధ్యతలు నిర్వహిస్తున్నారని చెప్పారు. శ్రీసిద్ధరామేశ్వర ఆలయంలో సిబ్బంది కొరత ఉన్న పరిస్థితుల్లో పూర్తి స్థాయిలో ఈవో సమయం కేటాయించేందుకు సలాబత్పూర్ బాధ్యతల నుంచి తప్పించి శ్రీసిద్ధరామేశ్వర దేవాలయానికి మాత్రమే ఈవోగా నియమించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఆలయంలో గుమాస్తా, అటెండర్, నైట్ వాచ్మన్ లు లేని పరిస్థితుల్లో స్వీపర్లు అవసరమైనప్పుడే రావడం వల్ల పరిపాలనలో ఇబ్బందులు తలెత్తుతున్నాయని తెలిపారు. ఇటీవలి కాలంలో కొంతమంది ప్రైవేట్ వ్యక్తులు తప్పుడు పత్రాలతో ఆలయ ఆస్తులను స్వాధీనం చేసుకోవాలని ప్రయత్నిస్తున్నారని, వారి వెనుక ఉన్న రాజకీయ నాయకులను వదిలిపెట్టే ప్రసక్తే లేదని హెచ్చరించారు. దీనిపై సమగ్ర విచారణ జరుగుతుందనీ, త్వరలోనే నిజాలు ప్రజల ముందుంచుతామని తెలిపారు. తదేకంగా, కొందరు మీడియా సంస్థలు తప్పుడు కథనాల ద్వారా ఆలయ ప్రతిష్టకు భంగం కలిగించేందుకు కుట్రలు పన్నుతున్నట్టు తమ దృష్టికి వచ్చిందని, అలాంటి కథనాలపై దేవాదాయ శాఖ, ఆలయ యాజమాన్యం తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఎంఆర్పీఎస్ మండల అధ్యక్షుడు కరోల రాజు, డప్పు రవి, గోస్ ఎండి సాజిత్, రమేష్, జంగం సుధాకర్, భాను తదితర నాయకులు పాల్గొన్నారు.

# డెంగ్యూ జ్వరం-లక్షణాలు కారణాలు, వ్యాధి నిర్ధారణ..!

## రామారెడ్డి ప్రభుత్వ వైద్యాధికారి సురేష్

## ప్రజా జ్యోతి రిపోర్టర్ రామ్మూర్తి ఇంటర్వ్యూ .. డెంగ్యూ వ్యాధిపై ప్రజా జ్యోతి ప్రత్యేక కథనం

**రామారెడ్డి మే 16 (ప్రజా జ్యోతి)** బలహీనమైన రోగనిరోధక వ్యవస్థ ఉన్నవారికి, అలాగే రెండవ లేదా తదుపరి డెంగ్యూ ఇన్ఫెక్షన్ ఉన్నవారికి డెంగ్యూ హెమరేజిక్ జ్వరం వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉంటుందని, డాక్టర్ వైద్యాధికారి సురేష్ తెలిపారు. అదేవిధంగా డెంగ్యూ జ్వరం అనేది నాలుగు దగ్గరి సంబంధం ఉన్న డెంగ్యూ వైరస్‌లలో ఏదైనా ఒకదాని వల్ల కలిగే బాధాకరమైన, బలహీనపరిచే దోమల ద్వారా సంక్రమించే వ్యాధి. ఈ వైరస్‌లు వెస్ట్ నైల్ ఇన్ఫెక్షన్ మరియు పసుపు జ్వరాన్ని కలిగించే వైరస్‌లకు సంబంధించినవి.





### డెంగ్యూ జ్వరం లక్షణాలు..!

సాధారణంగా ఇన్ఫెక్షన్ తర్వాత నాలుగు నుండి ఆరు రోజుల వరకు ప్రారంభమై 10 రోజుల వరకు ఉండే సంకేతాలు మరియు లక్షణాలు

అకస్మాత్తుగా, అధిక జ్వరం (105 డిగ్రీలు) తీవ్రమైన తలనొప్పులు,కళ్ళ వెనుక నొప్పి తీవ్రమైన కీళ్ల మరియు కండరాల నొప్పి అలసట

వికారం, వాంతులు విరేచనాలు

జ్వరం వచ్చిన రెండు నుండి ఐదు రోజుల తర్వాత కనిపించే చర్మ దద్దుర్లు

తేలికపాటి రక్తస్రావం (ముక్కు రక్తస్రావం, చిగుళ్ళలో రక్తస్రావం లేదా సులభంగా గాయాలు.

### డెంగ్యూ జ్వరం లక్షణాలు ..!

అయితే, తీవ్రమైన సమస్యలు తలెత్తవచ్చు. వీటిలో డెంగ్యూ హెమరేజిక్ జ్వరం, అధిక జ్వరం, శోషరస మరియు రక్త నాళాలకు నష్టం, ముక్కు మరియు చిగుళ్ళ నుండి రక్తస్రావం, కాలేయం విస్తరించడం మరియు ప్రసరణ వ్యవస్థ వైఫల్యం వంటి అరుదైన సమస్య ఉంటాయి. ఈ లక్షణాలు భారీ రక్తస్రావం, షాక్ మరియు మరణానికి దారితీయవచ్చు. దీనిని డెంగ్యూ షాక్ సిండ్రోమ్ అంటారు.

### బలహీనమైన నిరోధక శక్తి..!

బలహీనమైన రోగనిరోధక వ్యవస్థ ఉన్నవారికి, అలాగే రెండవ లేదా తదుపరి డెంగ్యూ ఇన్ఫెక్షన్ ఉన్నవారికి డెంగ్యూ హెమరేజిక్ జ్వరం వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉంటుందని నమ్ముతారు.

### డెంగ్యూ జ్వరం కారణాలు

డెంగ్యూ జ్వరం నాలుగు డెంగ్యూ వైరస్‌లలో (డి ఈ ఎన్ వి) ఒకదాని వల్ల వస్తుంది. ఈ వైరస్‌లు మానవులకు సంక్రమించడం సోకిన దోమ కుట్టడం ద్వారా జరుగుతుంది. డెంగ్యూ జ్వరం వ్యాప్తికి కారణమయ్యే అత్యంత సాధారణ రకాల దోమలు ఏడిస్ ఈజిప్టి మరియు ఏడిస్ అల్బోపిక్టస్ దోమలు..!

ఈ దోమలు ఆగ్నేయాసియా, పశ్చిమ పసిఫిక్ దీవులు, లాటిన్ అమెరికా మరియు ఆఫ్రికాతో సహా ఉష్ణమండల మరియు ఉప ఉష్ణమండల ప్రాంతాలలో విస్తృతంగా కనిపిస్తాయి. సోకిన దోమ ఒక వ్యక్తిని కుట్టినప్పుడు, వైరస్ మొదట రక్తప్రవాహంలోకి ప్రవేశించి, కాలేయాన్ని లక్ష్యంగా చేసుకుని, తరువాత ఇతర అవయవాలకు వ్యాపిస్తుంది. ఇది అక్కడ ప్రతిరూపం అవుతుంది. మరియు కాలేయ పనితీరును దెబ్బతీస్తుంది, రక్తంలో విషాన్ని పేరుకుపోతుంది, ఫలితంగా జ్వరం, కండరాల నొప్పి, తలనొప్పి మరియు దద్దుర్లు వస్తాయి. దీనిని నియంత్రించకపోతే, దాని తీవ్రత కాలేయ వైఫల్యానికి కారణం కావచ్చు.డెంగ్యూ హెమరేజిక్ జ్వరం

డెంగ్యూ హెమరేజిక్ జ్వరం అనేది డెంగ్యూ జ్వరంతో బాధపడేవారికి తీవ్రమైన మరియు ప్రాణాంతకమైన పరిస్థితి. రోగికి కడుపులో నొప్పి, నిరంతర వాంతులు, జ్వరం నుండి అల్పోష్ణస్థితికి శరీర ఉష్ణోగ్రతలో మార్పు, చిరాకు, గందరగోళం మరియు రక్తస్రావం వంటి లక్షణాలు అభివృద్ధి చెందవచ్చు. రోగి బలహీనమైన పల్స్, విశ్రాంతి లేకపోవడం మరియు చల్లని, జిగట చర్మంతో సహా షాక్ యొక్క ప్రారంభ సంకేతాలను చూపించవచ్చు.

అసాధారణ రక్తస్రావ నివారిణి మరియు ప్లాస్మా లీకేజీ అనేవి రక్తస్రావంతో కూడిన డెంగ్యూ జ్వరం రావడానికి రోగ లక్షణ కారణాలు. ప్లాస్మా లీకేజీకి కారణం,సైటోకిన్-మధ్యవర్తిత్వంతో పెరిగిన వాస్కులర్ పారగమ్యత.వాస్కులర్ పారగమ్యత అనేది ఒక నిర్దిష్ట పరిమాణం వరకు అణువులు మరియు రోగనిరోధక కణాల ద్వి దిశాత్మక ప్రవాహాన్ని నియంత్రించడానికి మరియు పెద్ద అణువుల విపరీతతను నిరోధించడానికి రక్త నాళాల సామర్థ్యంగా,నిర్వచించబడింది. సాధారణ పరిస్థితులలో, 40 కె. డి ఎ కంటే తక్కువ అణువులు గుండా వెళ్ళగలవు, అయితే అల్బుమిన్ (66 కే డి ఎ) మరియు ట్రాన్స్‌ఫెరిన్ (80 కేడిఏ) వంటి అణువులు నిలుపుకుంటాయి. వాపు లేదా అలెర్జీ వంటి వ్యాధి పరిస్థితులలో, 2,000 కేడిఏ అణువులు విపరీతంగా వ్యాపించవచ్చు, ఫలితంగా ప్లాస్మా లీకేజీ ఏర్పడుతుంది.

### డెంగ్యూ హెమరేజిక్ జ్వరం..!

ప్రధానంగా పిల్లలు మరియు శిశువులలో గమనించవచ్చు. ఎపిడెమియోలాజికల్ అధ్యయనాలు నివేదించిన ప్రకారం, డెంగ్యూ హెమరేజిక్ జ్వరం ముఖ్యంగా డెంగ్యూ వైరస్‌తో ద్వితీయ సంక్రమణ లేదా వారి ప్రాథమిక (ప్రారంభ) డెంగ్యూ సంక్రమణ నుండి వివిధ సెరోటైప్‌లతో సోకిన పిల్లలలో సంభవిస్తుంది. శిశువులలో, వారు తల్లి నుండి డెంగ్యూ ప్రతిరోధకాలను పొందుతారు మరియు డెంగ్యూ సంక్రమణను అనుభవిస్తారు.ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రమాణాల ప్రకారం, డెంగ్యూ హెమరేజిక్ జ్వరానికి నిర్వచించబడిన ప్రమాణాలు క్రింది విధంగా ఉన్నాయి.

### ఏదైనా రక్తస్రావం వ్యక్తీకరణల ఉనికి..!

థ్రోంబోసైటోపీనియా (ప్లేట్‌లెట్ కౌంట్ తగ్గుదల 100,000 కణాలు/ఎం ఎం 3)

పెరిగిన శరీర ఉష్ణోగ్రత లేదా ఇటీవలి జ్వరం చరిత్ర (2%-%7 రోజులు ఉంటుంది)

పెరిగిన వాస్కులర్ పారగమ్యతకు రుజువు

గర్భధారణలో డెంగ్యూ హెమరేజిక్ జ్వరం

డెంగ్యూ హెమరేజిక్ జ్వరం అనేది డెంగ్యూ జ్వరం యొక్క తీవ్రమైన సమస్య మరియు గర్భిణీ స్త్రీలలో కానివారి కంటే గర్భిణీ స్త్రీలలో ఎక్కువగా కనిపించే అవకాశం ఉంది. గర్భధారణ సమయంలో రోగ నిరోధక, శారీరక, ఎండో క్రినాలజిక్ మరియు జీవక్రియ మార్పులలో మార్పుల వల్ల ఇది సంభవించవచ్చు, ఇది ఇన్ఫెక్షన్లు వచ్చే ప్రమాదాన్ని పెంచుతుంది.చాలా మంది గర్భిణీ స్త్రీలు మూడవ త్రైమాసికంలో ఇన్ఫెక్షన్ బారిన పడే అవకాశం ఎక్కువగా ఉంటుంది. డెంగ్యూ హెమరేజిక్ జ్వరంలో వాస్కులర్ పారగమ్యత మరియు ఎండోథెలియల్ లీకేజ్ పెరగడం వల్ల జరాయు గాయం మరియు వైరస్ నిలువుగా వ్యాపించే అవకాశం ఉంది. మొదటిత్రైమాసికంలో, ఆకస్మిక గర్భస్రావం మరియు మూడవ త్రైమాసికంలో, అకాల జననం మరియు శస్త్రచికిత్స జననాల తర్వాత తీవ్రమైన మరియు దీర్ఘకాలిక రక్తస్రావం తీవ్రమైన సమస్యలు.

### డెంగ్యూ షాక్ సిండ్రోమ్...!

డెంగ్యూ షాక్ సిండ్రోమ్ అనేది డెంగ్యూ ఇన్ఫెక్షన్ యొక్క తీవ్రమైన సమస్య, ఇది అధిక మరణ రేటును కలిగి ఉంటుంది. వేరే వైరల్ సెరోటైప్‌తో ద్వితీయ సంక్రమణ తీవ్రమైన డెంగ్యూకు కారణమవుతుంది.

డెంగ్యూ షాక్ సిండ్రోమ్ యొక్క ఖచ్చితమైన కారణం ఇంకా పరిశోధనలో ఉంది అయితే,

### శాస్త్రవేత్తలు సిద్ధాంతాన్ని ప్రతిపాదించారు...!

డెంగ్యూ షాక్ సిండ్రోమ్ అసాధారణమైన మరియు పెరిగిన హోస్ట్ రోగనిరోధక ప్రతిస్పందనల వల్ల సంభవిస్తుంది, ప్రత్యేకంగా డెంగ్యూ వైరస్ యొక్క క్రాస్-రియాక్టివ్ యాంటీబాడీస్ అభివృద్ధి, ఇది ఇన్ఫెక్షన్‌ను మరింత తీవ్రతరం చేస్తుంది.

ప్రాథమిక డెంగ్యూ వైరస్ సంక్రమణ సమయంలో ఏర్పడే క్రాస్-రియాక్టివ్ యాంటీబాడీలు తటస్థీకరణ చర్యను కలిగి ఉండవు.

డెంగ్యూ వైరస్ మరియు తటస్థీకరించని యాంటీబాడీలు వేరే సెరోటైప్ ద్వారా తదుపరి ఇన్ఫెక్షన్ వచ్చినప్పుడు వైరల్-యాంటీబాడీ కాంప్లెక్స్‌లను ఉత్పత్తి చేస్తాయి, దీని వలన ఎక్కువ కణాలు డెంగ్యూ వైరస్ బారిన పడతాయి, ఫలితంగా తీవ్రమైన డెంగ్యూ వస్తుంది.

దీనిని యాంటీబాడీ-ఆధారిత వృద్ధి అని పిలుస్తారు మరియు ఇది షాక్ యొక్క పాథోఫిజియాలజీలో పాత్ర కలిగి ఉంటుందని భావిస్తున్నారు.తీవ్రమైన డెంగ్యూతో బాధపడుతున్న రోగులు క్రమంగా తీవ్రమవుతున్న షాక్ మరియు బహుళ అవయవ వైఫల్యం ఫలితంగా మరణిస్తారు.

### డెంగ్యూ జ్వరం యొక్క 7 హెచ్చరిక సంకేతాలు

ప్రపంచ ఆరోగ్య సంస్థ మార్గదర్శకాలు 2009 ప్రకారం, వ్యాధి నియంత్రణ మరియు నివారణ కేంద్రం( సి డి సి) డెంగ్యూ జ్వరం యొక్క 7 హెచ్చరిక సంకేతాలను ప్రచురించింది, అవి క్రింద పేర్కొన్న విధంగా ఉన్నాయి

### ఉదరంలో నొప్పి లేదా సున్నితత్వం..!

నిరంతర వాంతులు

అసైట్స్ లేదా ప్లూరల్ ఎఫ్యూషన్ శ్లేష్మ పొర రక్తస్రావం. అలసట లేదా అలసట 2 సెం.మీ కంటే ఎక్కువ కాలేయం విస్తరించడం రక్తంలో హెమటోక్రిట్ విలువలు పెరగడంతో పాటు ప్లేట్‌లెట్ కౌంట్ వేగంగా తగ్గడం

### డెంగ్యూ జ్వరం నివారణ...!

దోమ కాటును నివారించడం మరియు స్థానిక ప్రాంతాలను నివారించడం డెంగ్యూ వైరస్ రాకుండా ఉండటానికి ప్రాథమిక మార్గాలు.నివారణ చర్యలు పగటిపూట బెడ్ నెట్స్ వాడటం.తేలికపాటి పురుగు మందులు పిచికారీ చేసిన కిటికీ కర్టెన్లను ఉపయోగించడం.

దోమలను దూరంగా ఉంచడానికి కాయిల్స్ ఉపయోగించడం.

పొడవాటి చేతుల దుస్తులు మరియు పొడవాటి ప్యాంటు ధరించే దినచర్యను అభివృద్ధి చేయడం.

### జీవ నియంత్రణ

చేపలు..!

సహజ లార్విసైడల్ చేపలను ఉపయోగించడం మరియు పోసిలియా రెటిక్యులాటా వంటి వివిపరస్ చేప జాతులను భారీ నీటి ట్యాంకులు లేదా తెరిచిన మంచినీటి బావులు వంటి మూసివున్న నీటి వనరులలోకి ప్రవేశపెట్టడం.ప్రిడేటరీ కోపెపాడ్‌లు చిన్న మంచినీటి క్రస్టేసియన్‌లను సమర్థవంతమైన మాంసాహారులుగా ఉపయోగించడం, వోల్బాచియా-సోకిన దోమలను ఉపయోగించడం, ఇది అడవి రకానికి చెందిన ఈజిప్టి దోమలతో పోల్చితే డి ఈ ఎన్ వి. సంక్రమణకు తక్కువ హానిని చూపుతుంది.

### రసాయన నియంత్రణ..!

పెద్ద సంతానోత్పత్తి కంటైనర్లలో, లార్విసైడల్ స్ప్రేలను ఉపయోగించండి.

బాష్పీభవనాన్ని నిరోధించడానికి చమురు ఆధారిత సూత్రీకరణలను ఉపయోగించడం

పైరెథ్రాయిడ్స్ (బయోరెస్మెత్రిన్ మరియు సైపర్మెత్రిన్) మరియు ఆర్గానోఫాస్ఫరస్ సమ్మేళనాలు (ఫెనిట్రోథియాన్ మరియు మలాథియాన్) వంటి పురుగుమందులను ఉపయోగించడం.

### పర్యావరణ చర్యలు..!

దోమలు మరియు తెగుళ్లు పెరిగే ప్రదేశాలను గుర్తించి తొలగించడం.సన్‌షేడ్‌లు మరియు పైకప్పులను మంచి స్థితిలో ఉంచడం.

కుండలు, బకెట్లు మరియు ఇతర పాత్రలలో నిల్వ చేసిన నీటిని సరిగ్గా కప్పి ఉంచండి.

### డెంగ్యూ దోమల జీవిత చక్రం ఏమిటి..!

డెంగ్యూ దోమల జీవిత చక్రంలో రెండు దశలు ఉంటాయి ఒకటి జల దశ (గుడ్లు, లార్వా, ప్యూప), మరియు మరొకటి భూసంబంధ దశ (పెద్దలు). ఏడిస్ ఈజిప్టి మరియు ఏ. ఆల్బోపిక్టస్ అనే ఆడ దోమలు నీటితో ఉన్న పాత్రల లోపలి గోడలపై గుడ్లు పెడతాయి. నీటి మట్టం పెరిగినప్పుడు గుడ్లు లార్వాలుగా పొదుగుతాయి, గుడ్లు మునిగిపోతాయి. వర్షం లేదా ప్రజలు నీటిని నింపడం వంటి ఏ విధంగానైనా నీటి మట్టం పెరగవచ్చు. లార్వా సూక్ష్మజీవులను, కణిక సేంద్రియ పదార్థాన్ని (పి ఓ ఎ) తింటుంది. లార్వా 3 సార్లు తమ చర్మాన్ని వదులుతుంది మరియు మొదటి నుండి నాల్గవ దశలలో అభివృద్ధి చెందుతుంది. 4వ దశలలో లార్వా ప్యూపగా మారుతుంది. ప్యూప ఆహారం తీసుకోదు మరియు వయోజన దోమలను ఏర్పరుస్తుంది. తినే స్థాయిని బట్టి గది ఉష్ణోగ్రత వద్ద మొత్తం జీవిత చక్రం 8-10 రోజులు ఉంటుంది. అని డాక్టర్ వైద్యాధికారి సురేష్ డెంగ్యూ పై పలు సూచనలు చేయడం జరిగింది.